# హామీలపై ప్రశ్నిస్తే దాడి చేస్తారా

- ఎమ్మెల్యే ని కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ లేదా
- ఇచ్చిన హామీలపై అడిగే అర్హత ప్రతిపక్షులకు లేదా
- దాడి చేసిన సర్పంచ్ పై కేసు నమోదు చెయ్యాలి..
- నిర్లక్ష్యం వహిస్తే పోలీస్ స్టేషన్, ను ముట్టడిస్తాం..
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు





పరిగి మార్చి 23 : గ్రామానికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యే, కు వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లిన బిజెపి కార్యకర్తపై కాంగ్రెస్ నాయకులు గుండాల వ్యవహరించి దాడికి పాల్పడడం జరిగింది. ఇట్టి విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ దాడికి పాల్పడిన వ్యక్తులను తప్పించి మరొకరిపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు కరెక్ట్ అంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చెన్ గోముల్, గ్రామంలోని బాధితుడు భారతీయ జనతా పార్టీ మనికి బాత్ జిల్లా కో కన్వీనర్ కన్నయ్యల రాజు, నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, పరిగి భారతీయ జనతా పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ముకుంద నాగేశ్వర్, పూడూరు మండల సీనియర్ నాయకులు మల్లేష్ పటేల్, ఈ సందర్భంగా మీడియాతో బిజెపి నాయకులు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఓట్ల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, అంగడి చిట్టింపల్లి, గేటు నుండి లాల్ పహాడ్, వరకు డబల్ రోడ్డు నిర్మిస్తామన్నారు. అదేవిధంగా చెన్ గోముల్, గ్రామం నుండి మన్నెగూడ, వరకు నూతన రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హామీలిచ్చి మూడేళ్లు కావస్తున్న ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తకపోవడంతో ఈనెల 14న గ్రామపంచాయతీ ప్రారంభించేందుకు చెన్ గోముల్, గ్రామానికి వస్తున్న విషయం తెలుసుకోని ఎమ్మెల్యే, ఇచ్చిన హామీల, తో పాటు విద్యార్థులకు పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో క్రీడా, ప్రాంగణం ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రామాల్లో ఉన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే, కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన భారతీయ జనతా పార్టీ రాజు, మనోహర్ గౌడ్, గ్రామ యువకులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అతని అన్న, వారి అనుచరులు, కాంగ్రెస్ బడా నాయకులు, స్థానిక ఎమ్మెల్యే ముందే రాజు, ను అడ్డుకొని దురుసుగా ప్రవర్తించి ఒక్కసారిగా అతనిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అంటూ బిజెపి నాయకులు మండిపడ్డారు. ఎమ్మెల్యే ముందే గూండాల్లా రెచ్చిపోయి హామీలను నెరవేర్చాలని అడిగిన వారిపై ఇంత దారుణంగా దాడులు చేస్తే ఎమ్మెల్యే మాత్రం ఊరికే చూస్తూ ఉండడం సిగ్గుచేటు అన్నారు. ఈ ఘటనకు సంబంధించి వీడియోతో సహా పోలీస్, లకు చూయించి చెన్ గోముల్, పోలీస్ స్టేషన్, లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కానీ పోలీసులు మాత్రం దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా అదే రోజు రాత్రి మా పై కేసు నమోదు చేయడం జరిగింది. మేము రాష్ట్ర డిజిపి, ని కలిసిన విషయం తెలిసిన తర్వాత ఎస్సై ప్రధాన నిందితులను తప్పించి ఇతరులపై నామికే వాస్తుకు కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ బిజెపి నాయకులు మండి పడ్డారు.

**- సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ లేదా కొప్పుల రాజశేఖర్ రెడ్డి**

ఓ ఎమ్మెల్యే అంటే నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకుల సమస్యలు వినాలి ఆ సమస్యలను పరిష్కరించాలి. కానీ ఇక్కడి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాత్రం ఓన్లీ కాంగ్రెస్ నాయకులకే ఎమ్మెల్యే, ను కాంగ్రెస్ నాయకులు ఓటు వేస్తేనే ఆయన ఎమ్మెల్యే గా ఎన్నుకోబడినట్టు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అందరూ ఓటేస్తేనే ఎమ్మెల్యేగా గెలిచావు, నీకు ఓటు వేసిన ప్రజలు, గ్రామ సమస్యలు చెప్పుకునేందుకు వస్తే మీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో దాడులు దాడులు చేయిస్తారా అంటూ రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు.

**- సర్పంచ్ పై వెంటనే కేసు నమోదు చేయాలి ముకుంద నాగేశ్వర్**

హామీలు నెరవేర్చాలని ఎమ్మెల్యే, కు మెమోరాండం ఇవ్వడానికి వెళ్లిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలను అడ్డుకొని వారిపై దాడి చేయించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, లపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముకుంద నాగేశ్వర్, డిమాండ్ చేశారు. పోలీసులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలన్నారు. వెంటనే బాధితులపై పెట్టిన కేసులను తొలగించి నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు లేదంటే భారతీయ జనతా పార్టీ తరపున పోలీస్ స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

# వెంకీర్యాల గ్రామంలో ఘనంగా కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



మార్చి 23 కొందుర్గు :మండల పరిధిలోని వెంకీర్యాల గ్రామంలో గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామాభివృద్ధి కమాన్ నిర్మాణ పనులకు మాజీ మీాూ ప్రతాప్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామ ముఖద్వారం చూడచక్కని కమాన్‌తో కళకళలాడాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్ నాయక్ దేవాలయ కమిటి ఛైర్మెన్ రాఘవేందర్ గౌడ్ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కమాన్ నిర్మాణానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దేవాలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్



మార్చి 23 కొందుర్గు: వెంకిర్యాల గ్రామ పరిధిలోని సంజీవపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 230 ఫీట్ల పొడవు 24 ఫీట్ల వెడల్పు జజ రోడ్డు నిర్మాణం ఈరోజు చైర్మన్ రాఘవేందర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటి వైస్ చైర్మన్ రామకృష్ణ రెడ్డి సభ్యులు ఉషన్న దాసరి నర్సిములు మోత్కూరి శేఖర్ జ× వెంకిర్యాల మాజీ సర్పంచ్ గోవిందు విశ్వనాథ్ పూర్ సర్పంచ్ సుందు రాములు వెంకిర్యాల డిప్యూటీ సర్పంచ్ రమేష్ నాయక్ వార్డు మెంబర్స్ యాదయ్య రవి చెక్కల రమేష్ నర్సిములు గౌడ్ శివారెడ్డి చందు ప్రశాంత్ మల్లెష్ చెక్కల వేంకటయ్య బుచ్చయ్య శ్రీశైలం వెంకటయ్య బండారి బాలరాజ్ బుడ్డోల్ల వెంకటయ్య క్యాత్రమోని రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణానికి ఎంతో మేలు చేసే ప్లానెటరీ హెల్త్ డైట్.. అసలేంటిది.. దీన్ని ఎలా పాటించాలి



ఈట్-లాన్సెట్ డైట్ లేదా ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమి సహజ వనరులను రక్షించేందుకు రూపొందించిన శాస్త్రీయ ఆహార విధానం. 2019లో 16 దేశాలకు చెందిన 37 మంది నిపుణులు కలిసి ఈ డైట్‌ను రూపొందించారు. 2050 నాటికి 10 బిలియన్ జనాభాకు ఆహారం అందించడంలో పర్యావరణానికి నష్టం కలగకుండా ఉండటం దీని ప్రధాన లక్ష్యం. ఈ డైట్ కఠినమైన నియమాలపై ఆధారపడినది కాదు. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకునే విధంగా ఉంటుంది. ఇందులో కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు ప్రధాన భాగంగా ఉంటాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటి వాటిని చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవాలని ఈ డైట్ సూచిస్తుంది. సాధారణంగా పురుషులకు రోజుకు సుమారు 2,500 కేలరీలు, మహిళలకు 2,000 కేలరీలు సూచిస్తారు. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అనుసరించదగిన రిఫరెన్స్ డైట్‌గా పరిగణించబడుతుంది. ఇది భిన్న ప్రాంతాలు, సంస్కృతులకు అనుగుణంగా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తుంది. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని, జంతు ఆధారిత ఆహారాన్ని తగ్గించాలని సూచిస్తుంది.ఏయే ఆహారం ఎంత తీసుకోవాలి..ఈ డైట్‌లో ఆహారం ఎంత మోతాదులో తీసుకోవాలో కూడా సూచించబడుతుంది. రోజుకు కనీసం 300 గ్రాముల కూరగాయలు, 200 గ్రాముల పండ్లు తీసుకోవాలి. సంపూర్ణ ధాన్యాలు సుమారు 232 గ్రాములు తీసుకోవడం ద్వారా శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది. అలాగే పప్పులు 75 గ్రాములు, గింజలు 50 గ్రాములు, ఆరోగ్యకరమైన నూనెలు 40 గ్రాములు తీసుకోవాలి. పాలు, గుడ్లు, చేపలు, చికెన్ వంటి ప్రోటీన్ ఆహారాలను మాత్రం పరిమితంగా తీసుకోవాలి. రోజుకు 250 గ్రాముల పాలు, గుడ్లు ఒకరోజు విడిచి ఒకటి, చేపలు లేదా చికెన్ 29 గ్రాములు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎర్ర మాంసం (రెడ్ మీట్) కేవలం 14 గ్రాములకే పరిమితం చేయాలి. అదనపు చక్కెర 31 గ్రాములకు మించకూడదు.

# అన్ని వర్గాలను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

- ఆరు గ్యారంటీలకు తూట్లు
- విద్యారంగానికి అన్యాయం
- రైతు భరోసాకు రాంరాం
- అటకెక్కిన ఉద్యోగాల భర్తీ
- ఊసెత్తని పింఛన్ల పెంపు
- కాంగ్రెస్ ప్రవేశపెట్టింది పసలేని బడ్జెట్
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి మార్చి 23 : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతిపక్ష బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే "మోసపూరిత బడ్జెట్"గా అభివర్ణించారు. ఆరు గ్యారంటీల అమలులో విఫలమైంది. హామీలకు బడ్జెట్‌లో తగిన కేటాయింపులు లేవు, పాత అప్పులకే నిధులు సరిపోతున్నాయని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం పరిగి పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను బడ్జెట్‌లో సరిగ్గా పొందు పరచలేదని, ఇదొక ఓటు బ్యాంకు రాజకీయం అని మహేష్ రెడ్డి, విమర్శించారు. 3 లక్షల పింఛన్లు కట్ చేసి, కొత్తగా 2 లక్షలు ఇస్తామని చెప్పడం సరికాదని, అలాగే రైతు రుణమాఫీ కేవలం 50 శాతం మాత్రమే జరిగిందని మహేష్ రెడ్డి, ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి భారీగా అప్పులు చేస్తున్నారు. గాని అభివృద్ధి పనులకు మాత్రం బడ్జెట్‌లో నిధులు లేవని ఆయన అన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు రూ. 2500 సహాయం వంటి అంశాలపై స్పష్టత లేదని, హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని మహేష్ రెడ్డి, పేర్కొన్నారు. ఆశపడి కాంగ్రెస్‌ను గద్దెనెక్కించిన ప్రజలకు ఈ మూడేళ్లలో భ్రమలు తొలగిపోయాయని, ఇక మిగిలిన వారికి ఈ రెండేళ్లలో పూర్తిగా అర్థమవుతుందని పేర్కొన్నారు. మూడేళ్ల పాలనలో రూ.3లక్షల కోట్ల అప్పు చేసి కనీసం ఇచ్చిన హామీలకు కేటాయింపు లు లేవని.. ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు, 11 డిక్లరేషన్లు గంగలో కలిశాయని, హామీల అమలుకు ఏమాత్రం అవకాశం లేని బడ్జెట్ అన్నారు. ప్రజలకు పంగనామాలు పెట్టడంలో కాంగ్రెస్ సర్కారు హ్యాట్రిక్ సాధించిందన్నారు.

**- విద్యారంగానికి అన్యాయం**

బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 8.2 శాతం నిధులు కేటాయించి పూర్తిగా అన్యాయం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టులో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించి ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ పాఠశాలలపై బడ్జెట్‌లో చూపలేదు. పీఆర్‌సీ గురించి ప్రస్తావించలేదు. విద్య శాఖను తన వద్ద ఉంచుకుని పరిపాలన చేస్తున్న సీఎం ఆ రంగానికి మొండిచేయి చూపారు. ఇప్పటికైనా పునరాలోచించి రంగానికి సరిపడా కేటాయింపులు చేయాలని మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు.

**- ఆరు గ్యారంటీలకు తూట్లు**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, ఆరు గ్యారంటీలకు తూట్లు పొడిచి అంకెల గారడిగా మారింది. ఈ బడ్జెట్‌లో ముఖ్యమైన రంగాలకు కేటాయింపులు తక్కువ చేశారు. రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారు. వ్యవసాయరంగానికి సరైన నిధులు కేటాయించడంలో విఫలమయ్యారు. నిరుద్యోగ రంగానికి అతి తక్కువగా కేటాయింపులు చేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సరైన కేటాయింపులు చేయలేదు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఈ బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగింది. ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్. అని మహేష్ రెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పరిగి బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్స్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములను దౌర్జన్యంగా లాకుంటే ఉద్యమం తప్పదు

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు**

పరిగి మార్చి 23 : ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో 1197 ఎకరాల భూమిని బలవంతంగా సేకరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఆదివారం పరిగి మండల పరిధిలోని రాపోలు గ్రామంలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూములు పోతున్న రైతులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజాసంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమం, భూమి రక్షణ, న్యాయమైన పరిహారం, పారదర్శక విధానాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా మోసం చేస్తోందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ప్రభుత్వం పేదల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.భూ సేకరణలో చట్టబద్ధమైన ప్రక్రియలను పూర్తిగా పక్కనపెట్టిసోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఎస్ఐఎ ) నిర్వహించకపోవడంగ్రామ సభ అనుమతి తీసుకోకపోవడం, సరైన పరిహారం, పునరావాసం ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఖరి ప్రజలపై నిర్లక్ష్యాన్ని, అహంకారాన్ని స్పష్టంగా చూపుతున్నాయని తెలిపారు. ం ాపోల్, కాళపూర్ గ్రామాల్లో భూ సేకరణను వెంటనే నిలిపివేయాలి, రైతులు, కూలీల అనుమతి లేకుండా ఒక్క ఎకరం భూమి కూడా తీసుకోకూడదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేసి పేదల




భూములను రక్షించాలి ఎస్ఐఎ నిర్వహించి గ్రామ సభల ద్వారా నిర్ణయం

తీసుకోవాలన్నారు. పునరావాసం, ఉపాధి హామీ, పూర్తి పరిహారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే తన విధానాలను మార్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా రైతులు,వ్యవసాయ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, బుస చంద్రయ్య, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు రవి, రైతు స్వరాజ వేదిక నాయకురాలు లక్ష్మి,ప్రజా ఉద్యమల జాతీయ వేదిక సభ్యురాలు మీరా, బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కిన మానస, బీసీ ఎస్టీ ఎస్టీ జాక్ వికారాబాద్ రవీందర్, ఎల్లయ్య, వెంకటేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

